PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా, మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

శనివారం 18-10-2025 | పేజీలు : 5 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక :45 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## పాక్-అఫ్ఘాన్ ఘర్షణలు..

### ట్రెండింగ్‌లో '93000': భారత్‌కు సంబంధం ఏంటి?



పాకిస్థాన్-అఫ్ఘానిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం రెండు దేశాల మధ్య కాల్పుల విరమణకు అంగీకారం కుదిరినా.. అది ఎంతవరకు కొనసాగుతుందో తెలియని అనిశ్చితి నెలకొంది. ఈ సమయంలో నెట్టింట్లో '93000' ట్రెండ్ అవుతోంది .

ఈ ఘర్షణల్లో భాగంగా పాక్ నుంచి స్వాధీనం చేసుకున్న ట్యాంక్‌లతో పాటు సరిహద్దు స్థావరాల నుంచి పారిపోయిన పాక్ సైనికుల దుస్తులను అఫ్ఘాన్ ప్రదర్శించినట్టుగా కొన్ని దృశ్యాలు వైరల్ అయ్యాయి. క్షేత్రస్థాయిలో ఎవరు గెలిచినా.. ఆన్‌లైన్‌లో ప్రచారంతో మాత్రం అఫ్ఘాన్ నెగ్గింది. కొందరు ఆ దేశ యాక్టివిస్ట్‌లు '93,000 pants ceremony 2.0' అని పోస్టులు పెట్టారు. ఆ నంబర్‌కు భారత్‌తో సంబంధం ఉంది. 1971, డిసెంబర్‌లో భారత లెఫ్టినెంట్ జనరల్ జగ్జీత్ సింగ్ అరోడా, ఇతర సైన్యాధికారుల సమక్షంలో పాక్ లెఫ్టినెంట్ జనరల్ ఆమిర్ అబ్దుల్లా నియాజీ లొంగుబాటు పత్రంపై సంతకం చేశారు. ప్రస్తుతం ఆ చిత్రాన్ని నెటిజన్లు షేర్ చేస్తున్నారు. అప్పుడు 93000 మంది పాక్ సైనికులు భారత్ ముందు లొంగిపోయారు. "అప్పుడు భారత్ ఎదుట.. ఇప్పుడు అఫ్ఘాన్ ముందు. 'టీమ్ 93000' విషయంలో అప్పుడూ ఇప్పుడూ ఏమీ మారలేదు. భవిష్యత్తులో భారత్ రికార్డును అఫ్ఘాన్ బ్రేక్ చేస్తుందేమో" అని నెటిజన్లు పోస్టులు పెట్టారు.


పేజి 2లో ▶

## టీవీకే గుర్తింపు పొందిన పార్టీ కాదు - ఈసీ

తమిళ నటుడు విజయ్‌కు చెందిన తమిళగ వెట్రి కళగం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ కాదని కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది. విజయ్ పార్టీని రద్దు చేయాలని దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యం విచారణ సందర్భంగా హైకోర్టు ధర్మాసనానికి ఈసీ ఈ విషయాన్ని తెలిపింది.



## ఖనిజాల విలువ జోడింపుతో రూ.30 వేల కోట్ల ఆదాయం



మిగతాది 2లో

- వడ్డెర్లకు లీజు విధానం సిద్ధం చేయాలి
- 15% రిజర్వేషన్ ప్రతిపాదనలకు సన్నాహాలు
- మైనింగ్‌లో డ్రోన్, శాటిలైట్ విశ్లేషణ
- ఉచిత ఇసుక సరఫరా సమర్థవంతంగా అమలు
- వ్యవస్థాగత లోపాలకు అవకాశం ఇవ్వొద్దు
- కడప స్టీల్ ప్లాంట్‌కు ముడి ఇనుముపై అధ్యయనం

## పేదలకు మెరుగైన విద్య అందించాలి..

### అధికారులకి సీఎం రేవంత్‌రెడ్డి కీలక సూచనలు



మిగతాది 2లో

పేదలకు మెరుగైన విద్య అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతుల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకి సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.


## 20 నెలల్లో.. రూ. వెయ్యి కోట్లు



## హైదరాబాద్‌లోని విదేశీ నగదు మార్పిడి సంస్థల్లో ఈడీ సోదాలు




## బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వానికి లేఖ రాశాం.. హైకోర్టుకు తెలిపిన ఎన్నికల సంఘం



## బిసి బంద్‌కు జాగృతి సంపూర్ణ మద్దతు

### ఆర్ . కృష్ణయ్య లేఖపై కవిత వెల్లడి



బీసీ బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించారు. బీసీల రిజర్వేషన్ల కోసం తాను పోరాడతానని ఉద్ఘాటించారు. బంద్ ఫర్ జస్టిస్ పేరుతో 18వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మద్దతు తెలపాలని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు.

## బిసి బిల్లును అడ్డుకున్న పాపం బిజెపిదే

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు దేశంలో ఎక్కడా లేని విధంగా చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తొలిసారిగా సైంటిఫిక్‌గా తెలంగాణలో కులగణన నిర్వహించామని.. సర్వే ద్వారా వచ్చిన సమాచారంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చూసినట్లు తెలిపారు. చట్ట సభల్లో ఏకగ్రీవాగంగా ప్రవేశ పెట్టామని.. గవర్నర్, రాష్ట్రపతికి పంపించినట్లు తెలిపారు. అయితే తాము పాస్ చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకుండా అడ్డుకట్ట వేసి రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతోందని ఆరోపించారు. ఇది బీజేపీ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనమని భట్టి మండిపడ్డారు.



- బిల్లును అడ్డుకోవడంవల్లనే బిసి బంద్
- బంద్‌కు పూర్తి బాధ్యత బిజెపిదే
- దమ్ముంటే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి
- బిజెపిని డిమాండ్ చేసిన డిప్యూటి సిఎం భట్టి

## 'లండన్‌లో మీ అబ్బాయికి ప్రమాదం..' రూ.35 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు



# బీసీ రిజర్వేషన్ల అమలుకై ఉద్యమిద్దాం

**-ఈనెల 18న తెలంగాణ బంద్ ను విజయవంతం చేద్దాం**
**-ప్రజాబంధు పార్టీ మద్దతు తెలిపిన సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 17 గంభీరావుపేట మండల రిపోర్టర్ బోయ లక్ష్మణ్**

ఇండియా ప్రజాబంధు పార్టీ సంపూర్ణ మద్దతు గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇండియా ప్రజాబంధు పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం సంపూర్ణ మద్దతు ప్రకటించారు

స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకై తెలంగాణ సమాజమంతా మరోసారి తెలంగాణ ఉద్యమ తరహాలో ఉద్యమించాలని పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి 9వ షెడ్యూల్లో బిసి రిజర్వేషన్ల అంశాన్ని చేర్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమిళనాడు తరహాలో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల శాతాన్ని పెంచాల్సిన అవసరం ఉందని దీనికి అన్ని రాజకీయ పార్టీలు అంగీకారం తెలిపినందున కేంద్ర ప్రభుత్వం వెంటనే చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు



ఈనెల 18న బంద్ నులి లివిజయవంతం చేయాలని ప్రతి ఒక్క బీసీ సంఘం నాయకులు పాల్గొని పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు అయ్యే విధంగా బీసీ బందును విజయవంతం చేయాలని . ఇండియా ప్రజాబంధు పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం అన్ని ప్రధాన రాజకీయ పార్టీలన్నీ బీసీ సంఘాలు చేపట్టిన తెలంగాణ బంద్ కు మద్దతు స్వచ్ఛందంగా బందు పాటించాలని ఇండియా ప్రజాబంధు పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం పిలుపునిచ్చారు

# సిద్దిపేట కోర్టు ఆవరణలోనే గుండెపోటుతో బడే సాబ్ వ్యక్తి మృతి



**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 17 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్**

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని గురువన్నపేటలో గత సంవత్సరం సెప్టెంబర్ లో అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికపై షర్బుద్దీన్ అనే యువకుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. అట్టి కేసు విషయంలో తుది తీర్పు ఉండడంతో తన ఇద్దరు కుమారులతో సిద్దిపేట జిల్లా కోర్టులోకి వచ్చిన షర్బుద్దీన్ తండ్రి బడే సబ్ కోర్టుపాంగనంలోనే గుండెపోటుతో మృతి చెందాడు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**-దళారులను నమ్మి మోసపోవద్దు**
**-మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నాల్ల నాగుల శ్వేత వెంకట్ చారి**

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 17 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.**

ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని,రైతులు కష్టపడి పండించిన పంటను దళారుల చేతుల్లో పెట్టి మోసపోవద్దని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నాల్ల నాగుల శ్వేత



వెంకట్ చారి అన్నారు. మండలంలోని రాంపూర్ గ్రామంలో శుక్రవారం వడ్ల కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ నాల్లనాగుల శ్వేత -వెంకట్ చారి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ శ్వేత వెంకట్ చారి మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తోందని, పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు. ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ.2,389, సాధారణ రకానికి చెందిన వడ్లకు రూ.2,369 చెల్లిస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన మాట ప్రకారం సన్న రకం వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామన్నారు. ధాన్యంను దళారులకు విక్రయించి మోసపోవద్దని రైతులకు సూచించారు. ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి కనకయ్య,సిప మలిపెద్ది సుజాత,దొడ్డి వెంకటేష్,శెట్టె యాదగిరి,బండారి నర్సయ్య,శెట్టె యాదయ్య, అనిల్,బండారి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల బంద్ పై భిన్నాభిప్రాయాలు

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 17 ప్రతినిధి**




బీసీ రిజర్వేషన్ల బంద్ పై భిన్నాభిప్రాయాలు

తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఈనెల 18న రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ బంద్‌కు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీతో సహా అన్ని పార్టీలు మద్దతు ఇవ్వడంతో, అసలు ఎవరిపై నిరసన అన్నది ప్రశ్నగా మారింది. న్యాయపరమైన, రాజ్యాంగపరమైన అడ్డంకులే రిజర్వేషన్లకు ప్రధాన సమస్యగా విశ్లేషకులు చెబుతున్నారు. ప్రభుత్వం బిల్లు చేసి గవర్నర్, రాష్ట్రపతుల ఆమోదం పొందినా, కోర్టులు వాటిని చెల్లుబాటు కాదని తీర్పు ఇచ్చాయి. రాజకీయ అంశం కాకుండా న్యాయ పరిమితులే అడ్డుకట్టగా ఉన్నాయని, బంద్‌తో ప్రజలకు ఇబ్బందులు తప్ప ప్రయోజనం ఉండదని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# పత్రికా స్వేచ్ఛను అడ్డుకోవడం సరికాదుసాక్షి ఎడిటర్‌పై దాడులను ఖండిస్తున్నాం

**- టీయుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు కలకుంట్ల రంగాచారి**
**- సిద్దిపేటలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన జర్నలిస్టులు**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 17 సిద్దిపేట టౌన్ రిపోర్టర్ రంజిత్ కుమార్**

సిద్దిపేటబీపత్రికా స్వేచ్ఛను అడ్డుకోవడం సరికాదని, సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి పై అక్రమ కేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తున్నామని టీయుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు కలకుంట్ల రంగాచారి తెలిపారు. సాక్షి ఎడిటర్‌పై ఏపి ప్రభుత్వం అక్రమ కేసులు, విచారణ పేరుతో నిర్బంధకాండకు వ్యతిరేకంగా సిద్దిపేట అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఏపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయన్నారు. జర్నలిస్టులపై దాడులను మానుకోవాలన్నారు. ప్రత్రికా స్వేచ్ఛను కాపాడాలని, పత్రాకా కార్యాలయాల మీద దాడులు ఆపాలన్నారు. లేదంటే భవిష్యత్‌లో మరిన్ని ఉద్యమాలు




చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు కూతురు రాజిరెడ్డి, రంగదాంపల్లి శ్రీనివాస్ గౌడ్, నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి, యాదగిరిగౌడ్, జనార్ధన్, శ్రీనివాస్, మైసారెడ్డి, రవి, నరేష్, సాయి, ఇంద్ర, సంతోష్, మల్లారెడ్డి, రాజబాబు, అరుణ్, శ్రీకాంత్, శ్రీనాథ్, సాజిద్, రాంరెడ్డి, రమేష్, మురళి, చందు, రాజు, వంశీ, స్వామిగౌడ్, ముంజ గిరి, వెంకట్, నరేష్, కృష్ణ, వెంకట్, గణేష్, గణేష్‌బాబు, పర్శరాములు, దయానంద్, మురళికృష్ణ, రజనికాంత్, దర్శన్, దయానంద్, రాజు, సతీష్, ఇంద్రసేనారెడ్డి, సంతోష్, శ్రీకాంత్, వెంకటేష్, కుమారస్వామి, తులసి, కృష్ణ, రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యశాఖ కార్యాలయంలో ఓ సొసైటీ నుంచి 75 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ దొరికిన ఫీల్డ్ ఆఫీసర్ హరీష్



**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 17 వరంగల్**

అధికారులకు రెడ్ హ్యాండెడ్ లంచం తీసుకుంటూ దొరికిన ఫీల్డ్ ఆఫీసర్‌జిల్లా అధికారిని నాగమణి ఆదేశాల మేరకు లంచం డిమాండ్ చేసిన ఆఫీసర్ ఫీల్డ్ ఆఫీసర్ హరీష్ జిల్లా అధికారి నాగమణిని పక్క సమాచారంతో ఏసీబీ అధికారులు దాడులు . ఒక సొసైటీకి సంబంధించి విషయంలో డబ్బులు డిమాండ్

# బిసి 42% రిజర్వేషన్ల అమలుకై ఉద్యమిధం ఈనెల 18న తెలంగాణ బంద్ ను విజయవంతం చేద్దాం

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 17 ముస్తాబాద్**

బీసీ 42% రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా రేపు తెలంగాణ రాష్ట్ర బంద్‌కు అందరూ సహకరించాలని కోరుతూ ముస్తాబాద్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ లోని వివేకానంద విగ్రహం దగ్గర బిసి నాయకులు ఐక్యత ప్రదర్శన చేయడం జరిగింది. బీసీ రిజర్వేషన్లు కోరకు ఈరోజు బిసి సంఘాలన్ని ఒక్కతాటిపైకి



వచ్చాయని గ్రామీణ స్థాయిలో బీసీ కుల సంఘాలు, బిసి నాయకులు, బిసి ప్రజలు ఒక్కతాటిపైకి వచ్చి మన హక్కుల కొరకు పోరాడే మంచి తరుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు కొండ యాదగిరి గౌడ్, జాతీయ బిసి సంఘం యువజన కార్యదర్శి ఈడుగురాళ్ల సురేష్ గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి శీలం స్వామి, జేఏసీ నాయకులు గీస బిక్షపతి, పారిపెల్లి శ్రీనివాస్, తోట ధర్మేందర్, పల్లె సత్యం, యాగండ్ల మల్లేష్, గీస శంకర్, బీసీ సంఘాల మండల అధ్యక్షులు శీల ప్రశాంత్, పుల్లూరి శ్రీనివాస్ వివిధ సంఘాల అధ్యక్షులు పిట్ల విట్టల్, రాంగోపాల్, పుల్లూరి రవి, కొమురయ్య పూస బాలయ్య స్వామి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# సీపీఆర్‌పై అందరూ అవగాహన కలిగి ఉండాలి

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 17 గంభీరావుపేట మండల రిపోర్టర్ బోయ లక్ష్మణ్**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ క్యాంపస్ లో శుక్రవారం రోజున సీపీఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని 108 సిబ్బంది బి మనోజ్ సిహెచ్ సత్తయ్య,విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి సీపీఆర్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంబులెన్స్ సిబ్బంది మాట్లాడుతూ.. గుండెపోటు వచ్చినప్పుడు తక్షణ సహాయం అందించడానికి సీపీఆర్ ఎలా చేయాలో చేసి చూపించారు. సీపీఆర్ అనేది ఒక అత్యవసర ప్రాణ రక్షణ పద్ధతి అని, ఎవరైనా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటూ గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు మెదడు ఇతర ముఖ్య అవయవాలకు రక్తాన్ని, ఆక్సిజన్ ను సరఫరా చేయడానికి సీపీఆర్ సహాయ పడుతుందన్నారు. అంతకుముందు విద్యార్థులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**-లి దళారులను నమ్మి మోసపోవద్దు**
**-లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నాల్ల నాగుల శ్వేత వెంకట్ చారి**

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 17 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.**

ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని,రైతులు కష్టపడి పండించిన పంటను దళారుల చేతుల్లో పెట్టి మోసపోవద్దని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నాల్ల నాగుల శ్వేత వెంకట్ చారి అన్నారు. మండలంలోని రాంపూర్ గ్రామంలో శుక్రవారం వడ్ల కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ నాల్లనాగుల శ్వేత -వెంకట్ చారి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ శ్వేత వెంకట్ చారి మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తోందని, పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు. ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ.2,389, సాధారణ రకానికి చెందిన వడ్లకు రూ.2,369 చెల్లిస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన మాట ప్రకారం సన్న రకం వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామన్నారు. ధాన్యంను





దళారులకు విక్రయించి మోసపోవద్దని రైతులకు సూచించారు. ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి కనకయ్య,సిప మలిపెద్ది సుజాత,దొడ్డి వెంకటేష్,శెట్టె యాదగిరి,బండారి నర్సయ్య,శెట్టె యాదయ్య, అనిల్,బండారి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.


# బీబీనగర్ ఎయిమ్స్ అభివృద్ధికి సీఎంకు దత్తాత్రేయ లేఖ

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 17 ప్రతినిధి**



బీబీనగర్ ఎయిమ్స్ అభివృద్ధికి సీఎంకు దత్తాత్రేయ లేఖ బీబీనగర్ ఎయిమ్స్ అభివృద్ధిపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి హిమాచల్, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ లేఖ రాశారు. అక్టోబర్ 13న ఎయిమ్స్‌ను సందర్శించిన ఆయన రోగులు, అధ్యాపకులు, విద్యార్థులతో మాట్లాడారు. ఈ క్రమంలో ఈ వైద్య సంస్థను ఆధునిక ఆరోగ్య సేవల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు పలు సూచనలు చేశారు. ఘట్‌కేసర్ నుంచి ఎయిమ్స్ వరకు సిటీ బస్సు సేవలు, సర్వీస్ రోడ్డు సదుపాయం, ఎంఎంటీఎస్ పొడిగింపు, బస్ డిపో, ఎలక్ట్రిక్ వాహన సేవలు కల్పించాలని సూచించారు. అగ్నిమాపక కేంద్రం, సిబ్బంది పిల్లల విద్య కోసం పాఠశాల ఏర్పాటు చేయాలని కోరారు.

# క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా కేసుల పరిష్కార శాతాన్ని పెంచాలి

**-గ్రామ స్థాయిలో ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలి**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 17 సిరిసిల్ల ప్రతినిధి**



ర్యాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠినంగా వ్యవహరించాలివేములవాడ సబ్ డివిజన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపిఎస్మొదటగా పోలీస్ స్టేషన్ల వారిగా పెండింగ్ కేసుల వివరాలు,నమోదు అయిన కేసులలో నేరస్థుల అరెస్టు,దర్యాప్తు,సాక్ష్యాధారాల సేకరణ,చార్జ్షీట్కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులు, స్టేషన్ల పరిధిలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై ఎస్పీ అధికారులతో సమీక్షా జరిపారు.

**-అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.**

క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా కేసుల పరిష్కార శాతాన్ని మరింతగా పెంచి నిందుతులకు శిక్షలు పడే విధంగా కృషి చేయాలన్నారు.ప్రతి రోజు పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు సిబ్బంది పట్టణాలు, గ్రామాలు సందర్శిస్తూ ప్రజలతో తస్సబంధాలు కొనసాగిస్తూ గ్రామాల్లో ఏ చిన్న సంఘటన జరిగిన త్వరగా ఉన్నతాధికారులకు చేరేలా ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని,ప్రజల భద్రత,నేరాల నియంత్రణలో ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారుప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,మైనర్ డ్రైవింగ్ చేస్తూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈసమావేశంలో వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్., సి.ఐ లు వీరప్రసాద్,శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి,ఎస్.ఐ కు,ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# రేపు తెలంగాణ బంద్..వారికి డీజీపీ స్ట్రాంగ్ వార్నింగ్



**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 17 హైదరాబాద్**

హైదరాబాద్: ఈనెల 18వ తేదీన వివిధ పార్టీలు తలపెట్టిన బంద్ కార్యక్రమాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి స్పష్టం చేశారు.బంద్ పేరుతో అవాంచనీయ సంఘటనలకు గానీ, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు గానీ పాల్పడినట్లయితే చట్టం ప్రకారం కఠినంగా వ్యవహరిస్తామని డిజిపి అన్నారు. పోలీస్ సిబ్బంది, నిఘా బృందాలు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తాయని, బంద్ సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని డిజిపి సూచించారు. సాధారణ ప్రజలకు సమస్యలు ఎదురవకుండా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.కాగా 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు కోసం బీసీ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ బంద్కు పిలుపునిచ్చాయి. ఈ బంద్కు అధికార కాంగ్రెస్ పార్టీ సహా, బీజేపీ, బీఆర్ఎస్ మద్దతు తెలిపాయి. అటు సుప్రీంకోర్టులో తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి బిగ్ షాక్ తగిలింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ను సుప్రీంకోర్టు తోసిపుచ్చడంతో..పాత రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

# బీసీ జేఏసి ఆధ్వర్యంలో,అఖిలపక్షం మద్దతుతో రేపు వేములవాడ బంధుకు పిలుపు

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 17 ప్రతినిధి**



స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుండి బీసీలకు రాజ్యాంగ ఫలాలు, స్వాతంత్ర్య ఫలాలు సక్రమంగా అందడం లేదని ,అమలు కావడం లేదని,బీసీలు రాజకీయంగా,ఆర్థికంగా, సామాజికంగా , విద్యాపరంగా, ఉపాధి, ఉద్యోగ పరంగా అభివృద్ధి చెందడం లేదని గత కొన్ని దశాబ్దాల నుండి బీసీలు పోరాటాలు చేస్తుండగా,ఇటీవల ప్రభుత్వం రాష్ట్రంలో కులగణన సర్వే చేపట్టగా,రాష్ట్ర జనాభాలో బీసీలు 57.6 శాతం ఉన్నట్లుగా తేలడంతో,

బీసీలకు స్థానిక ఎన్నికల్లో,విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, అసెంబ్లీలో అఖిలపక్షం ఏకగ్రీవంగా రెండు బిల్లులను ఆమోదించి గవర్నర్ గారి ఆమోదంతో,పార్లమెంట్లో ఆమోదం పొందుటకు,షెడ్యూల్ 9 లో చేర్చుటకు గాను పంపిన రెండు బిల్లులు పెండింగ్లో ఉండడం చాల బాధాకరమని,పంచాయతీ రాజ్ చట్టం,పురపాలక చట్టాన్ని సవరిస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ,మరల అసెంబ్లీ తీర్మానంతో గవర్నర్ ఆమోదకై పంపిన ఆర్డినెన్స్ లు పెండింగ్లో ఉండడంతో,సుప్రీం కోర్టు 50శాతం రిజర్వేషన్లు మించరాధన్న షరతులను,రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో 9 ద్వార సవరించి రిజర్వేషన్లను 42 శాతం కల్పిస్తూ,ఎన్న

# వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కేటీఆర్

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 17 గంభీరావుపేట మండల రిపోర్టర్ బోయ లక్ష్మణ్**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం కు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కరువారి శంకర్ కూతురి వివాహం శుక్రవారం రోజున గాయత్రీ ఫంక్షన్ హాల్ లో జరగగా ఈ వివాహానికి స్థానిక శాసనసభ్యులు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఇటీవల కేటీఆర్ ని శంకర్ కలసి తన కూతురి వివాహానికి హాజరుకావాలని హైదరాబాద్ లోని నంది నగర్ లోనీ తన నివాసంలో వివాహ ఆహ్వాన పత్రిక అందజేయగా తప్పకుండా వస్తాను అని చెప్పగా ఇచ్చిన ప్రకారం కేటీఆర్ రావడం మాకు సంతోషాన్ని కలిగించింది అంటూ శంకర్ ఆనందం వ్యక్తం చేస్తూ కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈవివాహ కార్యక్రమానికి కేటీఆర్ తో పాటు నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకట స్వామిగౌడ్ సెస్ డైరెక్టర్ నారాయణరావు పట్టణ అధ్యక్షులు పెద్దవెని వెంకట్ యాదవ్ తో పాటు నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు వీ పి ఓ వ్యవస్థ కల్గి ఉండాలి

**-పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్ట పరచాలి.**

**-శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి**

**-సిరిసిల్ల సబ్ డివిజన్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపిఎస్**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 17 సిరిసిల్ల ప్రతినిధి**

ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.నేర విచారణ మరింత సమర్ధవంతంగా చేయడంతో పాటు పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వాటిని సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా పని చేయాలని ఇప్పటివరకు నమోదైన కేసులలో నాన్ గ్రేవ్ కేసులు, గ్రేవ్ కేసుల విషయంలో తీసుకోవలసిన చర్యలు గురించి అధికారులకు వివరించారు. దొంగతనాల నివారణకు రాత్రిపూట పెట్రోలింగ్ వ్యవస్థను, నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలి అని తెలిపారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీం ను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని,బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాల పై నిఘా ఉంచాలని వారి పై కేస్ లు నమోదు చేయాలని అన్నారు. పాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు. స్టేషన్ల పరిధిలోని రౌడీ,హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే



వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు.అక్రమ కార్యకలాపాలు అయిన గుట్కా, ఇసుక అక్రమ రవాణా, పేకాట,గుడుంబా, పిడిఎస్ రైస్, వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని సూచించారు.ప్రజల నుండి వచ్చే సమస్యలను తెలుసుకుని ఏ రకంగా పరిష్కరించాలనే విషయంలో గ్రామ పోలీస్ అధికారులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, న్యాయం వైపు పని చేస్తూ బాధితులకు అండగా నిలిచి న్యాయం చేయడం ద్వారా ప్రజలలో పోలీస్ శాఖ పట్ల మరింత నమ్మకం, గౌరవం పెంపొందించేలా పని చేయాలన్నారు. వి పి ఓ లు ప్రతి గ్రామని సందర్శించి గ్రామస్థులతో సమావేశాలు నిర్వహించి యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలో నడిచేటట్లు వారికి అవగాహన కల్పిచాలన్నారు.ఈ యొక్క సమావేశంలో సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సి.ఐ లు మొగిలి, శ్రీనివాస్, నాగేశ్వరరావు, ఎస్.ఐ లు,సిబ్బంది పాల్గొన్నారు.

# నిరక్షరాస్య వయోజన మహిళలకు అక్షరాస్యతపై అవగాహన కల్పించాలి

**-కలెక్టర్ ఎం హరిత**

**-ఉల్లాస్ పై సమీక్ష సమావేశం**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ -17 సిరిసిల్ల ప్రతినిధి**

జిల్లాలోని నిరక్షరాస్య వయోజన మహిళలకు అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు. అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ (ఉల్లాస్)పై జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, విద్యాశాఖ, మెప్మా శాఖ అధికారులతో శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.

జిల్లాలోని నిరక్షరాస్య వయోజన మహిళలకు ఫౌండేషనల్ లిటరసీ, బేసిక్ ఎడ్యుకేషన్ తదితర అంశాలపై అవగాహన అందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. వయోజనుల కోసం అక్షర వికాసం, వాలంటీర్ల కోసం మార్గదర్శిని పుస్తకాలు ప్రభుత్వం జిల్లాకు పంపిణీ చేసిందని తెలిపారు. అక్షర వికాసం పుస్తకాలు 21,894 రాగా, మార్గ దర్శిని 2,190 పుస్తకాలు వచ్చాయని వెల్లడించారు.



ఈ సంవత్సరం జిల్లాలో 23, 387 మంది వయోజనులను గుర్తించామని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో ప్రభావవంతంగా అమలు చేసేందుకు నిర్దిష్టమైన కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.

సమావేశంలో డీఆర్డీఓ శేషాద్రి, అడిషనల్ డిఆర్ డి ఓ శ్రీనివాస్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, వయోజన విద్య

# బీసీల 42% రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు

**-జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 17 జనగామ ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.**

పిసిసి ఆదేశాల మేరకుతెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు జరుగుతున్న రాష్ట్రవ్యాప్త బీసీ బంద్ కు జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ పూర్తి మద్దతు ప్రకటిస్తోంది.

"బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వడం న్యాయమైన హక్కు.ఈ అంశంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ వెనకడుగు వేయదు.బీసీ వర్గాల న్యాయహక్కుల కోసం అన్ని విధాలుగాపోరాడతాం,"అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు.రాహుల్ గాంధీ గారి ఆశయ సాధనలో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న కృషిని మేము అభినందిస్తున్నాము.రాబోయే కాలంలో బీసీలకు రాజకీయ, సామాజిక న్యాయం చేకూరేలా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది.

అందువల్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మరియు అన్ని వర్గాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రేపటి బంద్లో పెద్ద ఎత్తున పాల్గొని, బంద్ను విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.మన హక్కుల సాధనలో ఐక్యంగా నిలుద్దాం! బీసీ బంద్ను విజయవంతం చేద్దాం!



# జీవితం ఒక గొప్ప రంగుల కల! నీలో రంగులన్నీ నిండుకున్నప్పుడే నీ జీవితం ప్రయాణం కొనసాగుతుంది.



**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 17 ప్రతినిధి**

మనసు మనతోటి ప్రయాణించాలి. మన ప్రయాణంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన మన ప్రయాణాన్ని కొనసాగిస్తూనే ఉండాలి. ఎక్కడ ఆగిన మళ్లీ ప్రయాణాన్ని కొనసాగిస్తుండాలి. జీవిత ప్రయాణం ఒక మాధుర్యమైనది, మధురమైనది, మనము అందుకోవడానికి ప్రయత్నిస్తున్నంత సేపు అది అందకుండా ప్రయాణిస్తూనే ఉంటది. మనము పరిగెడుతూనే ఉండాలి. భూమి తిరుగుతూనే ఉండాలి. గాలి ప్రయాణిస్తూనే ఉండాలి. సూర్య కిరణాలు కాంతి వేగంతో ప్రయాణిస్తూనే ఉండాలి. నీరు ప్రవహిస్తూ తన గమ్యం చేరుకోవాలి. మనిషి ప్రయాణిస్తూనే ఉండాలి అంతర్ ప్రయాణాన్ని కొనసాగిస్తు తన గమ్యం చేరేవరకు కోటి ఆలోచనల నెలవు మనిషి మస్తికం మరుపు రానిది మరువలేనిది. మన జీవిత ప్రయాణం బ్రతుకు బండిలో ప్రయాణిస్తూ జీవన రంగులు ఆస్వాదిస్తూ ప్రకృతిని ముద్దాడుతూ ప్రయాణిస్తూ ప్రయాణిస్తూ ప్రయాణిస్తూనే ఉంటా. అలుపు ఎరుగని ప్రయాణం నా జీవితం. ఎన్ని కష్టాలు వచ్చినా జీవితం జీవించడానికె కదా నదీ ప్రవాహం లాగా. వంకలు తిరుగుతూ నాట్యమాడుతూ కొండలను గుట్టలను మట్టిని ముద్దాడుతూ ప్రయాణించుడే నది ప్రవాహ జీవితం మనిషి జీవితం! (చీకటి) శ్రీనివాస్ సిరిసిల్ల!

# గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల్లో పౌష్టికాహార సమస్యల పరిష్కారానికి 'పోషణ అభియాన్ : కలెక్టర్ పి. ప్రావీణ్య.

**- పిల్లలు బాగుంటేనే దేశం బాగుంటుంది ఎంపీ రఘునందన్ రావు.**

**- ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అంగన్వాడీ సిబ్బంది పాత్ర కీలకం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 17

ఈ కార్యక్రమం గురువారం పటాన్‌చెరువులో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోషణ మాసం ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి లలిత కుమారి, సీడీపీఓ జయరాం నాయక్, స్థానిక కార్పొరేటర్లు కుమార్ యాదవ్, పుష్ప నాగేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలను పోషణ మాసంగా జరుపుకుంటూ, నెల రోజుల పాటు జిల్లాలో గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల్లో పౌష్టికాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు వివిధ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల్లో పోషకాహార లోపాలను తగ్గించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా పోషణ అభియాన్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాయి. గత నెలలో జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం అని తెలిపారు. ప్రతి నెల పిల్లల బరువు, ఎత్తు కొలతలు ఖచ్చితంగా నమోదు చేసి రిపోర్టులు సమర్పించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేసిన పిల్లలను దగ్గరలోని పిహెచ్సీ కేంద్రాల్లో వైద్య పరీక్షలు చేయించాలి. అంగన్వాడీ సిబ్బంది, వైద్యుల సమన్వయంతో శ్యామ్ పిల్లల (పోషకాహార లోపం ఉన్న పిల్లల) సంఖ్యను తగ్గించేందుకు కృషి చేయాలి. మంచి పోషకాహారం అందించడం అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల బాధ్యత అని కలెక్టర్ సూచించారు. ఈ



సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ...పిల్లలు బాగుంటేనే దేశం బాగుంటుంది. భారతదేశం యువశక్తి తో నిండిన దేశం. భావి భారత పౌరులు ఆరోగ్యవంతంగా ఎదగాలంటే అంగన్వాడీ కేంద్రాల్లో అమలవుతున్న పోషణ కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహం అవసరం అన్నారు. మన పెరటి తోటల్లో లభించే ఆకుకూరలు, కూరగాయలు, పప్పు దినుసులు వంటి స్థానిక ఆహార పదార్థాలు వాడటం ద్వారా అనేక పోషక లోపాలను నివారించవచ్చు. అంగన్వాడీ సిబ్బంది, ప్రజల్లో ఈ విషయంపై అవగాహన కల్పించాలి అని సూచించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అంగన్వాడీ సిబ్బంది పాత్ర మరువలేనిది. ఇంటింటికీ వెళ్లి గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరించడం అభినందనీయం అన్నారు. పోషణ మాసం ముగింపు సందర్భంగా 300 మంది గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, 50 మంది పిల్లలకు అక్షరాభ్యాసం, 50 మంది పిల్లలకు అన్నప్రాశన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని సీడీపీఓలు చంద్రకళ, ప్రియాంక, సుశీల, మధులిక, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ముషీరాబాద్ ఏంఆర్ఓ కార్యాలయం వద్ద ఏంఆర్పిఎస్ నిరసన....

**-సీజేఐ పై దాడి చేసిన వారి పై చర్య తీసుకోవాలి....**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 17 హైదరాబాద్



సీజేఐ పై దాడిని నిరసిస్తూ శుక్రవారం ముషీరాబాద్ ఏంఆర్ఓ కార్యాలయం వద్ద ఏంఆర్పిఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ ఆదేశానూసారం నిరసన కార్యక్రమం చేపట్టారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ పై దాడి చేసిన వారి పై తక్షణమే చట్టపరమైన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇది కేవలం చీఫ్ జస్టిస్ పై దాడి మాత్రమే కాదని, దేశ న్యాయవ్యవస్థ పైన, ప్రధానంగా రాజ్యాంగం పై దాడిగా చూడాలన్నారు. దాడిని నిరసిస్తూ దాడి చేసిన దుండగుడి పై తక్షణం చట్టపరమైన చర్యలు చేపట్టాలని ముషీరాబాద్ మండల డిప్యూటీ తాసిల్దార్ నాగవాణి కి వినత పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గజ్జల రాజశేఖర్ మాదిగ, అమ్ముగూడెం దశరథ్ మాదిగ, కలవల కుమారస్వామి మాదిగ, మీసాల శంకర మాదిగ, రోషన్ వినాయక రావు మాదిగ, చిలక ఎల్లయ్య మాదిగ, అంతాటి నరసింహ మాదిగ, పాపిడి రాజు మాదిగ, పల్లి అశోక్ మాదిగ,గడ్డం రమేష్ మాదిగ, దేశ్ పాండే నాగరాజు మాదిగ, శంకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఇంట్లో పని కై ఏజెన్సీల ద్వారా కేర్ టేకర్ లను తీసుకునేప్పుడు జాగ్రత్తలు పాటించాలి.

**- సెంట్రల్ జోన్ డిసిపి శిల్పవల్లి.**

**- వృద్ధ దంపతుల పై దాడి ఆభరణాలు చోరీ కేసులో నిందితుడి అరెస్ట్.**



మేకార్తి దినపత్రిక అక్టోబర్ 17 హైదరాబాద్

ఇంట్లో వృద్ధుల సహాయార్థం పనిచేయడాని కై ఏజెన్సీల ద్వారా సహాయకులను తీసుకునేటప్పుడు వారి బ్యాగ్రౌండ్ ఎంక్వయిరీ చేయాలని, అన్ని జాగ్రత్తలు పాటించాలని సెంట్రల్ జోన్ డిసిపి శిల్పవల్లి సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడారు. దోమలగూడ పిఎస్ పరిధిలోని హెరిటేజ్ అపార్ట్మెంట్లో అక్టోబర్ 12న వృద్ధ దంపతులపై రోకలి బండతో దాడి చేసి, బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుడిని గుర్తించి పట్టుకున్నామన్నారు. పోలీసుల వివరాల ప్రకారం నిందితుడు గోవర్ధన్ కుందేరు గ్రామం కంకిపాడు మండల్ కృష్ణాజిల్లా వాసిగా గుర్తించామన్నారు. పెద్ద దంపతుల సహాయార్థం ఇంట్లో పని కై ఏజెన్సీ ద్వారా నియమించుకున్న కేర్ టేకర్ గోవర్ధన్ ఆన్లైన్ బెట్టింగ్, చెడు వ్యసనాలకు బానిసై ఈజీ మనకోసం ఈ నేరానికి పాల్పడ్డాడని, గుద్ధ దంపతులపై రోకలిబండ తో దాడి చేసి బంగారు ఆభరణాలు తీసుకెళ్లడని, ఆభరణాలను కంకిపాడు ముత్తూట్ లో పెట్టి మూడు లక్షల రూపాయలు తీసుకున్నట్లు గుర్తించామన్నారు. వృద్ధ దంపతులపై దాడి జరిగిన రోజు నుండే గోవర్ధన్ కనిపించకుండా పోవడంతో వృద్ధ దంపతుల బంధువులు అతనిపైనే అనుమాన వ్యక్తం చేయడంతో గోవర్ధన్ ఈ నేరానికి పాల్పడినట్లు ప్రాథమిక నిర్ధారణకు వచ్చి దర్యాప్తు చేశామని తెలిపారు. అందుతుని తన స్వస్థలంలోని గుర్తించి పట్టుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# గ్రామీణ, వ్యవసాయ వాస్తవాలపై కార్యశాల





మేకార్తి దినపత్రిక అక్టోబర్ 17

ఆరు నేపథ్య రంగాలలో 15 పరిశోధనా పత్రాల సమర్పణ పాల్గొన్న ప్రముఖ ప్రొఫెసర్ లు భారతీయ సామాజిక శాస్త్ర సంఘం (ఐఎస్ఎస్) సహకారంతో హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) సోషియాలజీ విభాగం ఆధ్వర్యంలో 'గ్రామీణ, వ్యవసాయ వాస్తవాలు: విమర్శనాత్మక దృక్పథాలు, ఉద్భవిస్తున్న ధోరణులు' అనే అంశంపై రెండు రోజుల యువ స్కాలర్ల కార్యశాలను అక్టోబర్ 16-17 తేదీలలో నిర్వహించారు. ఐఎస్ఎస్ అధ్యక్షురాలు, జేఎన్ యూలోని మాజీ సోషియాలజీ ప్రొఫెసర్ మైత్రేయీ చౌదరి ఆన్ లైన్ లో స్వాగత ప్రసంగంతో శ్రీకారం చుట్టుకున్న ఈ కార్యశాలలో సోషియాలజీ విభాగ అభివృద్ధి, దాని ఔచిత్యాన్ని యువ స్కాలర్లను పెంపొందించడంలో ఐఎస్ఎస్ పాత్రను ప్రతిబింబించారు. హైదరాబాదు విశ్వవిద్యాలయంలోని రిటైర్డ్ ఎకనామిక్స్ ప్రొఫెసర్ డి. నరసింహారెడ్డి భారతదేశంలో గ్రామీణ, వ్యవసాయ పరివర్తనలపై లోతైన అవగాహనతో కూడిన వ్యాఖ్యలతో ఈ వర్క్ షాపును ప్రారంభించారు. ఐఐటీ బాంబే, ఐఐటీ హైదరాబాదు, జేఎన్ యూ, ఢిల్లీ విశ్వవిద్యాలయం, హైదరాబాదు విశ్వవిద్యాలయం, అజీమ్ ప్రేమ్ జీ విశ్వవిద్యాలయం, బ్రెజిల్ లోని యూఎఫ్ఎబీసీ వంటి ప్రముఖ సంస్థల నుంచి 15 మంది పరిశోధనా స్కాలర్లు ఆరు నేపథ్య రంగాలలో పత్రాలను సమర్పించారు. ఈ సెషన్లలో బెంగళూరులోని ఫౌండేషన్ ఫర్ ఆగేరియన్ స్టడీస్ నుంచి డాక్టర్ అరిందం దాస్ ప్రాజెక్టు ఆన్ అగ్రేరియన్ రిలేషన్స్ ఇన్ ఇండియా (పీఏఆర) పై ప్రత్యేక ప్రదర్శన ఇచ్చారు. 'గ్రామీణ, వ్యవసాయ మార్పును అర్థం చేసుకోవడం', 'గ్రామీణ, వ్యవసాయ సంక్షోభం, ప్రతిఘటనను అర్థం. చేసుకోవడం' అనే రెండు ఆలోచింపజేసే ప్యానెల్ చర్చలలో ప్రొఫెసర్ సురీందర్ జోధా, (జేఎన్ యూ), ప్రొఫెసర్ మనీష్ ఠాకూర్ (ఐఐఎం కోల్ కతా), ప్రొఫెసర్ బి.బి. మొహంతి (పాండిచ్చేరి విశ్వవిద్యాలయం), ప్రొఫెసర్ ఆర్.రామకుమార్ (టీఐఎస్ఎస్, ముంబై), ప్రొఫెసర్ పురేంద్ర ప్రసాద్ (హైదరాబాదు విశ్వవిద్యాలయం), డాక్టర్ ఎస్. సీతాలక్ష్మి (స్వతంత్ర పరిశోధకురాలు, మహిళా కిసాన్ అధికార్ మంచ్ సభ్యురాలు) వంటి ప్రముఖులు పాల్గొన్నారు. సోషియాలజీ విభాగం సమన్వయకర్త డాక్టర్ అవినాష్ తన వందన సమర్పణలో, విభిన్న దృక్కోణాల ద్వారా గ్రామీణ, వ్యవసాయ అధ్యయనాలతో నిరంతర అనుసంధానం కావాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. సోషియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాకిబ్ ఖాన్ సహ- సమన్వయంలో సాగిన ఈ కార్యశాల యువ పరిశోధకులకు ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి, సహకారాన్ని పెంపొందించడానికి, భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న గ్రామీణ, వ్యవసాయ వాస్తవాలతో విమర్శనాత్మకంగా పాల్గొనడానికి ఒక శక్తివంతమైన వేదికగా ఉపయోగపడింది.

# బీసీ రిజర్వేషన్ బంద్ కు సంపూర్ణ మద్దతు....

**-ఎమ్మెల్యే ముఠా గోపాల్**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 17 హైదరాబాద్



బీసీల 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం తలపెట్టిన నేటి బీసీ రిజర్వేషన్ బంద్ కు (అక్టోబర్ 18న) బిఆర్ఎస్ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అదేవిధంగా అన్ని వర్గాల ప్రజానీకం విద్యా, వ్యాపార సంస్థలు అన్ని కూడా బంద్ కు మద్దతు కలపాలని ముషీరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ముఠా గోపాల్ విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్,ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్, బిఆర్ఎస్ పార్టీ అశోక్ నగర్ కార్యాలయంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు ముఠా జై సింహ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు అవకాశాలు దక్కాలన్నారు. లేకుంటే రానున్న రోజుల్లో రాజకీయ, సామాజిక అంశాలలో పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగే పరిస్థితులు నెలకొంటాయని ఆయన పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్, బిజెపిలు దోబూచులాడుతున్నాయని ఆరోపించారు. రాజ్యాంగబద్ధంగా అమలు చేయాల్సిందేనని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ మీడియా ఇంచార్జ్ ముచకుర్తి ప్రభాకర్, డివిజన్ అధ్యక్షుడు రాకేష్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలోదళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ..!

**- తహసీల్దార్ కార్యాలయం ముందు నల్ల బ్యాచ్లతో నిరసన ధర్నా..!**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 17

జహీరాబాద్ నియోజకవర్గం లోని కోహీర్ మండల పరిధిలో ఎమ్మార్పీఎస్ తహసీల్దార్ కార్యాలయం ముందు దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు నిర్వహించినటువంటి నిరసన ధర్నా అనంతరం రవికుమార్ మాట్లాడుతూ..

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్.గవాయ్ గ మీద రాకేష్ కిషోర్ అనే న్యాయవాది కాళ్లిబూటు వి ని సే య్ ు డా ని తీ ( వ ం గా ఖండిస్తున్నాం. ఇది కేవలం గవాయి మీద జరిగిన దాడి కాదు ఇది దేశ రాజ్యాంగన్నీ అనుసరిస్తున్న ప్రతి ఒక్కరి మీద జరిగిన దాడి అని జడ్జిల మీద ప్రధాన న్యాయమూర్తుల మీద చెప్పులు బూట్లు విసిరేసినటువంటి చరిత్ర ఇంతవరకు దాఖలు కాలేదు కేవలం బిఆర్ గవాయ్ దళితులు కాబట్టే ఈ దాడి జరిగిందని ఇది ముమ్మాటికి రాజ్యాంగంపై ప్రజాస్వామ్యస్ఫూర్తిపై జరిగిన దాడిగా సమాజమంతా గ్రహిస్తుంది.. ఢిల్లీ పోలీసులు ఈ కేసును సుమోటోగా స్వీకరించి లోతైన విచారణ చేపట్టి ఈ దాడికి పాల్పడ్డ ఆ న్యాయవాదిని ఈ దాడి వెనకాల ఉన్న రాజ్యాంగ విద్రోహ శక్తులను గుర్తించి సమగ్ర విచారణ చేపట్టి ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం ఇలాంటి సంఘటనలు పునరవృతం కాకుండా పకడ్బందీగా చట్టాలను రూపొందించి తగు న్యాయం



చేయాలని డిమాండ్ చేస్తూ కోహీర్ తహసీల్దార్ కార్యాలయం లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమం లో ఎం అర్ పి ఎస్ సీనియర్ నాయకులు సంపత్ కుమార్ మాదిగ కోహీర్ మండల్ ఎం ఆర్ పి ఎస్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ మాదిగ, పోతిరెడ్డి పల్లి గ్రామ అధ్యక్షులు దన్ రాజు మాదిగ,నాయకులు తులజారామ్ అగర్వాల్ ఏసురత్నం అంజయ్య, నర్సిములు రాజు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com